రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



కేసీఆర్‌ను కలిసిన పీసరి సతీష్‌రెడ్డి

**షాబాద్, మార్చి 3, ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు పీసరి సతీష్‌రెడ్డి ఆయనను కలిసి సన్మానించారు. ఈసందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరాలన్నారు. ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించేందుకే స్పెషల్ డ్రైవ్ : ఆర్ఐ



**పెద్దేముల్, మార్చి 3, ప్రభాతవార్త:** భూ సమస్యలను పరిష్కరించెందుకే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మండల ఆర్ఐ రాజురెడ్డి అన్నారు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఆదివారం పెద్దేముల్ మండలంలో మం డల తహసిల్దార్ కిషన్, డిప్యూటి తహసిల్దార్ మహేష్, ఆర్ఐ రాజురెడ్డి తదితరులు రెండుబృందాలుగా ఆయా ఆయా గ్రామాలకు వెళ్ళి భూ సమస్యలపై ఆరాతీస్తు సమస్యలను పరిష్కరించెందుకు కృషిచేస్తు న్నారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజురెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్ ఆదేశాలపై స్పెషల్ డ్రైవ్‌లో భూ సమస్యలపై ఆయా రైతులకు అడిగి తెలుసుకుంటున్నామనిఅన్నారు. ధరణిలో ఇచ్చిన పిర్యాదుల మేరకు భూ సమస్యలకు పరిష్కారం లభించే దిశగా కృషిచేస్తున్నామని అన్నారు. ఆర్ఐ వెంట జూనియర్‌అసిస్టెంట్ అవినాష తదితరులు పాల్గొన్నారు.

## భార్యను కడతేర్చిన భర్త

**పూడూరు, మార్చి 3, ప్రభాతవార్త :** అనుమానమే పెనుభూతమై కట్టుకున్న భార్యనే కర్రతోమోది కడతేర్చిన భర్త ఉదంతం వికారాబాద్‌జిల్లా పూడూరు మండలంలో చోటుచేసుకుంది. పరిగి సిఐ శ్రీనివాస్,చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి కలిసి తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్‌జిల్లా పరిగి మండలం రుసుంపల్లి గ్రామానికి చెందిన ప్రమీల,పూడూరు మండలం దేవనోనిగూడ గ్రామానికి చెందిన అప్పరెడ్డిగూడెం ప్రవీణ్‌లు ఇద్దరు భార్యభర్తలు.వీరికి గత 11 సంవత్సరాల కింద వివాహం జరిగింది.ఓపాప,ఓబాబు ఇద్దరు సంతానం ఉన్నారు. కొన్నాళ్లు వీరి సంసారం సాఫీగానే సాగింది.కాగా గత కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకున్న భర్త తరచూ గొడవలు పడి వేధించేవాడు.అయితే శనివారం ఎప్పటి మాదిరిగానే భార్య,భర్తలు ఇద్దరుకలిసి పొలం పనుల నిమిత్తం తమచేనుకు వెళ్లారు.అక్కడ మధ్యాహ్నం సుమారు 3గం.30నిమిషాల ప్రాంతంలో ఇద్దరు గొడవపడడంతో కోపోద్రిక్తుడున భర్త ప్రవీణ్,తన భార్య ప్రమీలపై కర్రతో దాడిచేసి కొట్టాడు.దీంతో తీవ్రగాయాలైన ప్రమీలను చికిత్స నిమిత్తం వికారాబాద్‌లోని మహవీర్ ఆసుపత్రికి తరళించారు.అక్కడ చికిత్స పొందుతూ ప్రమీల మృతిచెందిింది.మృతురాలి తండ్రి కనకయ్య పిర్యాదు మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చేవెళ్ళ పార్లమెంట్‌లో బిజెపి విజయం ఖాయం

### చేవెళ్ల మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి ధీమా



చేవెళ్లలో టపాకాయలు పేల్చుతూ సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు

**చేవెళ్ళ, మార్చి 3, ప్రభాతవార్త**

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్‌లో బిజెపి విజయం సాధించడం ఖాయమని చేవెళ్ల మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి దీమా వ్యక్తం చేశారు. బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని ప్రకటించినందుకు ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో టపాకాయలు కాల్చారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపైనా బిజెపిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. చేవెళ్ల ఎంపిగా గెలిపించాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాద్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, ఉపాద్యక్షుడు శర్వలింగం, నాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి, చేవెళ్ల టౌన్ అద్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బిజెవైఎం నాయకులు మదుకర్‌రెడ్డి, ఐటి సెల్ అద్యక్షుడు అభిషేక్‌రెడ్డి,రమణారెడ్డి, చాకలి శ్రీనివాస్, నవీన్, జైపాల్, రవీ,జగదీశ్వర్‌రెడ్డి,సుదాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి,విజయ్‌గౌడ్,తదితరులు పాల్గోన్నారు.

## మహేందర్‌రెడ్డి ఏ పార్టీలోకి వెళ్లిన చెల్లని నోటు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**మొయినాబాద్, మార్చి 3, ప్రభాతవార్త :**

మహేదర్‌రెడ్డి ఏ పార్టీలోకి వెళ్లిన చెల్లని నోటని, బిఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీని భ్రష్టు పట్టించిందని ఆయన కాంగ్రెస్‌లో చేరితే టిఆర్ఎస్‌కు శని విడిచి కాంగ్రెస్‌కు పట్టుకుంటుందని డప్పు రాజు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మండల టిఆర్ఎస్‌పార్టీ నాయులు సామమహేష్ యాదవ్ అన్నారు. గత రెండు రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీ మోయినాబాద్ మండల అధ్యక్షులుగా పనిచేసినటువంటి దేవరంపల్లి మహేందర్‌రెడ్డి టిఆర్ఎస్‌పార్టీని వదిలి కాంగ్రెస్‌లోకి చేరినందుకు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తల్లో ఆనందంలో మునిగితేలుతున్నారని సరదానగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ డప్పు రాజు మరియు మొయినాబాద్ మండల టిఆర్ఎస్ నాయకులు సోమమహేష్ యాదవ్ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహేందర్‌రెడ్డి ఎన్నిపార్టీలు మారినా ఒక చెల్లని నోటుతో సమానమని వారు అన్నారు.మహేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టించడానికి ఆ పార్టీలోకి వెళ్లేందుకు మహేందర్‌రెడ్డి పార్టీ మారితే ఒక్క ఓటు కూడా ఆయన తరపున రాదని ఆరోపించారు.

## అనుమతిలేని షెడ్డు పనులను నిలిపివేయాలి

**ఘట్‌కేసర్, మార్చి 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని జోడిమెట్లలో అక్రమంగా ఏర్పాటు చేస్తున్న షెడ్డుపై చర్యలు తీసుకోవాలని మాజీ వార్డు సభ్యులు మంద స్వామిదాస్, మండల టీఆర్ఎస్‌పార్టీ ఉపాధ్యక్షులు పులకంటి రాజశేఖర్‌రెడ్డి పంచాయతీకి కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. సర్వేనంబర్లు 771/ఊ1, 772/ఉ2లో 600 గజాల స్థలంలో హెచ్‌ఎండిఏ, గ్రామపంచాయతీల నుంచి ఏలాంటి అనుమతి లేకుండా అక్రమంగా షెడ్డు నిర్మిస్తున్నారని తెలిపారు. విచారణ జరిపి పనులు నిలిపివేసేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు కార్యదర్శికి తెలియజేశారు.



శామీర్‌పేట మండల కేంద్రంలో పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేస్తున్న ఆరోగ్యకేంద్రం రూట్ సూపర్‌వైజర్ పెలిపిన్స్ పాల్గొన్న అంగన్‌వాడి టీచర్, ఆశవర్కర్,తదితరుల దృశ్యం

# నిండు జీవితానికి రెండు చుక్కలు

## మొదటి రోజు పల్స్‌పోలియో విజయవంతం

**శామీర్‌పేట, మార్చి 3, ప్రభాతవార్త**

శామీర్‌పేట ఉమ్మడి మండలంలో శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలు, తూంకుంట మున్సిపాల్టీలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం జరిగిం ది. శామీర్‌పేట మండలంలోని వివిద గ్రామాల్లో పిల్లల కు పల్స్‌పోలియో చుక్కలు వేయటానికి శామీర్‌పేట ఆరోగ్యకేంద్రం పరిధిలో బూత్‌స్థాయిలో 19కేంద్రాలను ఏర్పాటు చేసి పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఐదేళ్లలోపు పిల్లలందరికి పల్స్‌పోలియో చుక్కలు వేయటం జరిగిందని శామీర్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రూట్ సూపర్‌వైజర్ పెలిపిన్స్ పేర్కొన్నారు. వివిధ గ్రామాల్లో ఎఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, అంగ న్‌వాడి టీచర్లు పాల్గొని ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ పాల్గొని పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. జవహర్‌నగర్ పిహెచ్‌సి పరిధిలోని తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ వార్డులలో మున్సిపాల్టీ పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. దీనిలో పలువురు ప్రజాప్రతినిధులు, ఆరోగ్యకేంద్రం పరిధిలోని ఎఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొని పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. అదే విధంగ మూడుచింతలపల్లి మండల కేంద్రంలో ఎంపిపి వి.హారికమురళీగౌడ్ ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ముడుచింతలపల్లి మండలంలోని పిహెచ్‌సి పరిధిలో ఉన్న వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయటం జరిగింది. దీనిలో ప్రజాప్రతినిధులు, ఆరోగ్యకేంద్రం ఎఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, అంగన్ వాడి టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పల్స్‌పోలియో కార్యక్రమం జరిగింది. బూత్‌స్థాయిలోని కేంద్రాల్లో పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. మిగిలిన పిల్లలకు ఈ నెల 4,5, 6తేదీల్లో వైద్య సిబ్బంది,ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు ఇంటింటా పర్యటించి పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయనున్నారు. ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో శామీర్‌పేట ఉమ్మడి మండల స్థాయిలో బస్‌స్టేషన్‌ల వద్ద, ఇటుకబట్టీల వద్ద, వలస ప్రాంతాల వారి పిల్లల కోసం మొబైల్ టీమ్‌ల ద్వారా పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయ టం జరిగింది. ఈ పల్స్‌పోలియో కార్యక్రమంలో ఎంపి టిసిలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిదులు, వైద్యులు, వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, సిబ్బంది,వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా...

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 3, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం జరిగింది. జిల్లాలో బూత్‌ల వారీగ 1093 కేంద్రాలను ఏర్పాటు చేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజవర్గాల్లో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఆదివారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6వరకు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, వలంటీర్లు పాల్గొని పిల్లలకు చుక్కలు వేశారు. ఆయా నియోజకవర్గాల్లో, మండలాల్లో, మున్సిపాల్టీల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఆదివారం బూత్ కేంద్రాల్లో పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయటం జరిగిందని, మిగిలిన పిల్లలకు ఈ నెల 4,5,6తేదీలలో ఇంటింటా సిబ్బంది పర్యటించి పల్స్‌పోలియో చుక్కలు పిల్లలకు వేయటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి తెలిపారు. ఆదివారం జిల్లాలో పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం అయినట్లు ఆయన తెలిపారు.

### పోలియో రహిత సమాజానికి కృషి చేయాలి

**ఘట్‌కేసర్, మార్చి 3, ప్రభాతవార్త:** పోలియో నిర్మూలనకు అందరూ సహకరించాలని చౌదరిగూడ-2 ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్ర మంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కల మందును వేశారు. చౌదరిగూడ వెంకటాద్రి టౌన్‌షిప్‌కాలనీ, మక్తా గ్రామంలో ఆయన 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో మందు వేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాలులో ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లతో కలిసి పోలియో చుక్కలు వేసి పోలియో వ్యాధి నిర్మూలనకు తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా మందు వేయించాలని ఆయన సూచించారు.



చౌదరిగూడలో చిన్నారులకు పోలియోచుక్కలను వేస్తున్న ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి



మూడుచింతలపల్లిలో పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసిన ఎంపిపి.వి.హారికమురళీగౌడ్,పాల్గొన్న ఎంపిటిసి, మాజీ సర్పంచ, వైద్య సిబ్బంది



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## అంతర్ రాష్ట్ర బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట్, మార్చి 3, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ధవళగిరి గుట్టుపై వెలసిన శ్రీఅలివేలుమంగా సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం అంతరా ష్ట్ర ఒంగోలు జాతి ఎద్దుల చేత బండలాగుడు పోటీలను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంబించారు. ఈ పోటీలలో ఉమ్మడి తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చే వృషభ రాజులు ప్రదర్శనలో పాల్గొన్నాయి. పోటీలను తిలకించేందుకు మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో హాజరై పోటీలను తిలకించారు. ఈ పోటీలను తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లును చేశారు. ఈ కార్యక్రమానికి సిడబ్ల్యుసి ఆహ్వానితులు చల్ల వంశీచందర్‌రెడ్డి కేశంపేట జడ్పిటిసి తాంద్ర విశాలాశ్రవణ్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదయ్య యాదవ్, కేశంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం కేశంపేట తాజామాజీ సర్పంచ్ వెంకటరెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు కరుణాకర్‌రెడ్డి పల్లె నర్సింగ్ రావు గోవు వెంకటనారాయణ రెడ్డిగిరి యాదవ్ మాజీ సర్పంచులు శ్రీధర్‌రెడ్డి యాదయ్యచారి ఎంపిటిసి సురేష్‌రెడ్డి జగదీశ్వర్‌రావుల పెంటయ్య ముదిరాజ్ తుమ్మల గోపాల్ ముదిరాజ్ అనసూయ పర్వతాలు కోడూరు రాములు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

### జిల్లా రవాణా శాఖ అధికారి రఘునందన్‌గౌడ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 3, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, రోడ్డు భద్రత విషయంపై వాహనదారులకు అవగాహన కల్పించటానికి తగు చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్ జిల్లా రవాణా శాఖ అధికారి (డిటిఒ) ఎం.రఘునందన్‌గౌడ్ పేర్కొన్నారు. ఆయన ఇబ్రహీంపట్నం నుంచి మేడ్చల్ జిల్లా నూతన డిటిఓగా ఎం.రఘునందన్‌గౌడ్ బదిలీ వచ్చి ఇటీవలనే బాధ్యతలు చేపట్టటం జరిగింది. జిల్లా డిటిఓగా విధులు నిర్వహించిన కిషన్ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా నూతన డిటిఓ ఎం.రఘునందన్‌గౌడ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవటం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, అదే విధంగ కారు వాహనదారులు కూడ సీటు బెల్టు తప్పనిసరి పెట్టుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, ఎదురుగ వస్తున్న వాహనదారుల పట్ల అప్రమత్తంగ ఉంటూ డ్రైవింగ్ చేయాలని అన్నారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా 90శాతం యువతనే రోడ్డు ప్రమాద బారిన పడుతున్నారని అన్నారు. ఎక్కువగా అతివేగం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం, హెల్మెట్స్ వాడకుండ, కారులలో సీటు బెల్టులు పెట్టుకోకుండ ఉండటం వల్లనే రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థులకు కూడ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, రోడ్డు భద్రత అనే అంశాన్ని కూడ సిలబస్‌లో చేర్చితే బాగుంటుందని భావిస్తున్నట్లు దీనికి రోడ్డు భద్రతపై అవగాహన ముఖ్యమని డిటిఓ ఎం.రఘునందన్‌గౌడ్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మాత్రం రవాణా శాఖ కార్యాలయాల్లో వాహనదారులకు ఆడియో విజువల్ ప్రోగ్రామ్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. డ్రైవింగ్ చేసే వారు, వాహనదారులు ఇన్సురెన్సు చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందితే ఆ బాధిత కుటుంబం బాధ రకాలుగ ప్రభావం పడుతుందని, తప్పనిసరిగా వాహనదారులు ఇన్సురెన్సు చేయించాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందితే 5లక్షల భీమా లభిస్తుందని ఆయన సూచించారు. ఇన్సురెన్సు చేయించుకున్న వారి వివరాలు ఆన్‌లైన్‌లో పెట్టాలని వారికి లేఖలు రాయటం జరిగిందన్నారు. ఆర్టీఏ కార్యాలయం నుంచి ప్రజలకు సేవలు అందించటానికి కృషి జరుగుతుందన్నారు. స్థలం కొరత కారణంగ మేడ్చల్ జిల్లాలో ఆటోమెటిక్ టెస్టింగ్ సెంటర్ (ఏటిసి) ఏర్పాటు అవసరమని భావిస్తున్నట్లు రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతంతో పాటు భవిషత్ కోసం కూడ సమీపంలో స్థలం కేటాయింపు కోసం శాఖ పరంగ ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లటానికి ప్రయత్నం చేస్తున్నట్లు డిటిఓ రఘునందన్‌గౌడ్ తెలిపారు.

## సర్దార్‌పాపన్నగౌడ్‌కు నాయకులు నివాళులు

**ఘట్‌కేసర్, మార్చి 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పాపన్న చౌరస్తాలోని సర్వాయి సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహానికి ఆదివారం పలువురు నాయకులు పూలదండ వేసి నివాళులు అర్పించారు. 47వ వారం పూలమాళ కార్యక్రమంలో భాగంగా ఘణాపూర్ మాజీ సర్పంచ్-మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న మహారాజ్ విగ్రహానికి పూలమాళ వేసి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపిలు బండారి దాసుగౌడ్, బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, నాయకులు బండ్లగూడెం కిషోర్, లగ్గోని రమేశ్, అబ్బగోని నాగరాజు, బండారి క్రిష్ణ, వేముల బాల్‌రాజ్, సుధాకర్, చంద్రకళ, హేమంత్, ప్రవీణ్, సంపత్, రవీందర్, శ్రావణ్, సాయి, ప్రసాద్, ప్రదీప్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



సర్దార్‌పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించిన సంజీవగౌడ్ తదితరులు

# శివాజీ అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలి

### గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్



పూడూరు మండలం కంకల్‌లో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులు

**పూడూరు, మార్చి 3, ప్రభాతవార్త :** భారతదేశ ఐక్యతకు పోరాటం చేసిన బహుజన సామాజిక న్యాయపా లకుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలని గోషామహల్ ఎమ్మెల్యే, బిజెపి నాయయకుడు రాజాసింగ్ పిలుపునిచ్చారు. ఆదివారం పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మనువాద విధ్వంసానికి కృషిచేసిన మహనీయుడు శివాజీ అని కొనియాడారు.ఆయన ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పేర్కొన్నారు.గ్రామగ్రామన వెలసిన శివాజీ విగ్రహాల ద్వారా హిందువుల మనోధైర్యం పెరుగుతుందని వివరించారు.ఔరంగజేబు చేస్తున్న అరాచకాలను చూసి చలించిన శివాజీ తల్లి జీజామాతా తనకొడుకుని పోరాట యోధుడిగా తీర్చిదిద్ధిందన్నారు. హిందువులు గోమాతను రక్షించాలని సూచించారు.ఔరంగజేబు లక్షమందిరాలను ధ్వంజం చేశారని,వాటిలో న్యాయస్థానం తీర్పుతో అయోధ్య రామమందిరం హిందువుల వశమైందని, కాశి,మధురవంటి నగరాల్లో ఉన్న మందిరాలనుకూడా న్యాబద్ధంగా వశపరుచుకుంటామని,లేని పక్షంలో దేశంలో ఉన్న 4వేల గుడులకోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు. బాబ్రీమసీదు కోసం ఎంపి అసదోద్దీన్ మాట్లాడటం తగదని విమర్శించారు.భారత దేశానికి ప్రపంచంలో మంచిగుర్తింపు ఉందని.విదేశాల్లోకూడ మనవారు ప్రజాప్రతినిధులుగా చెలామని అవుతు న్నారన్నారు. శివాజీ విగ్రహ స్థాపనకు కృషిచేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.కార్యక్రమంలో ఎంపిపి పూడుగుర్తి మల్లేశం,జడ్పీటిసి మేఘమాలగుప్త,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతీకిరణ్ బూనేటి, పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి,వివిధ పార్టీల నాయకులు కడుమూరి ఆనందం,వెంకటేశ్వర రెడి,పెంటయ్య, అనీల్, మల్లేష్‌పటేల్, శ్రీనివాస్,రవిందర్,వీరేష్,భేరి రాంచెద్రయ్య, రఘు పంతులు,నర్సింలు,శివాజీ అసోషియేషన్ సభ్యులు,పలు గ్రామల కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

## పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఘట్‌కేసర్, మార్చి 3, ప్రభాతవార్త:** పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది విజయవంతం చేసేందుకు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జ ంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది 94 శాతం పిల్లలకు మందు వేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్ బస్తీదవాఖానాలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు ఆమె పోలియో చుక్కల మందును వేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు, చేయాలని ఆమె సూచించారు.హెల్త్ సూపర్‌వైజర్ విమల, కౌన్సిలర్ బర్ల శశికళ, ఎఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## యువతకు ఆదర్శ ప్రాయుడు శివాజీ మహారాజ్

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**తాండూరు, మార్చి 3, ప్రభాతవార్త :** యువతకు ఆదర్శప్రాయుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలం అగ్గనూర్‌లో ఏర్పాటు చేసి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. యువతకు ఆదర్శప్రాయుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. చిన్ననాటి నుండి ధైర్య సాహసాలతో ముందుకు సాగాడని, ఎదురొచ్చిన సమస్యలను సంకల్ప దీక్షతో ఎదురించి సాధించాలని సందేశమిచ్చిన మహోన్నత వ్యక్తిగా అభివర్ణించారు. ఛత్రపతి శివాజీ ఆశయాలకు అనుగుణంగా, ఆయన స్ఫూర్తితో యువత ముందకు నడవాల్సి అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, యాలాల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, నాయకులు, రవిగౌడ్, మురళీకృష్ణగౌడ్, కౌన్సిలర్ నీరజ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన హిందూ ధర్మాన్ని మనం కాపాడుకోవాలి

### గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్



శివాజీ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే రాజాసింగ్

**తాండూరు, మార్చి 3, ప్రభాతవార్త :** మన హిందూ ధర్మాన్ని మనం కాపాడుకోవాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. ఆదివారం తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలం అగ్గనూర్ గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ముఖ్య అతిథిగా హజరై శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజాసింగ్ మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర గురించి వివరించారు. ప్రతి ఒక్కరు మన హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలని తెలిపారు. మండల నాయకులు, శివాజీ యువజన సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఎలక్ట్రికల్ దుకాణం దహనం

### షాపును పరిశీలించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



దుకాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, మార్చి 3, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు ఓ ఎలక్ట్రికల్ కూలర్ల దుకాణం దగ్ధమైంది. ఈ సంఘటన తాండూరు పట్టణంలోని మార్వాడి బజార్‌లో చోటుచేసుకుంది. శనివారం రాత్రి దుకాణం తాళం వేసి వెళ్లిన తరువాత అకస్మాత్తుగా షాపులో నుండి మంటలు రావడంతో వెంటనే గమనించిన స్థానికులు అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అగ్నిమాపక అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దుకాణంలో ఎలక్ట్రిక్ పరికరాలు, ప్లాస్టిక్ కూలర్లు ఉండటంతో మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఆదివారం విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి కాలిపోయిన దుకాణాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని నిర్వాహకులకు బరోసా ఇచ్చారు. వ్యాపారస్తులందరు ప్రమాద బీమా చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నేతలు తదితరులు ఉన్నారు.

## శివనామ స్మరణతో జన్మదణ్యం



పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివభక్తులు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 03,(ప్రభాతవార్త):** శివనామ స్మరణ చేసిన భక్తుల జన్మదణ్యమవుతుందని గురుస్వామి కొండి యాదయ్య అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామంలో జ్యోతిర్ముడి మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. భక్తి భావన ఉన్నవారు ఇతరుల పట్ల ప్రేమానురాగాలు చూపుతారని చెడుపనులు చేయరని పెర్కొన్నారు. శివమాలలు దరించిన భక్తులు ప్రజా శ్రేయస్సుకోసం పని చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, గణేష్, రవి, శ్రీనివాస్, అంజయ్య, మొగులయ్య, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ముసాయిదా ఓటర్ జాబితా విడుదల

కొడంగల్,మార్చి3 ప్రభాతవార్త ఈనెల 28న నిర్వహించే మహబుబ్‌నగర్ స్దానిక సంస్దల ఎమ్మెల్సీ ఉపెన్నిక ఓటరు జాబితాను ఆదివారం తహశీల్దార్ విజయ్‌కుమార్ విడుదల చేశారు.కొడంగల్ మున్సిపాలిటీ,దౌల్తాబాద్,బొంరాస్‌పేట్ మండలాల్లోని కౌన్సిలర్‌లు, ఎంపీటీసీలు,జడ్పీటీసీ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకోనున్నా రని చెప్పారు.మొత్తం 55 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.పోలింగ్‌కు ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# పల్స్ పోలియో వ్యాక్సిన్ వేయడంలో తీవ్ర అంతరాయం



అన్నసాగర్‌లో వ్యాక్సిన్ ఇస్తున్న ఆసుపత్రి సూపర్ వైజర్ కయ్యూమ్



అన్నసాగర్‌లో వ్యాక్సిక్ కోసం అంగన్‌వాడీ కేంద్రం వద్ద అంగన్‌వాడీ కార్యకర్త తాళం ఇవ్వక పోవడంతో బయట వ్యాక్సిన్ కోసం కూర్చున చిన్నారులు, తల్లిదండ్రులు

**కోట్‌పల్లి,మార్చి 03, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని అన్నసాగర్ గ్రామంలో ఉదయం పల్స్ పోలియో ప్రారంభించారు. చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేస్తున్న కొద్దిసేపటికే వ్యాక్సిన్ పంపిణీలో తీవ్ర అంతరాయం ఏర్పాడింది. చిన్నారులకు సరిపోయంత వ్యాక్సిన్ లేకపోవడంతో గ్రామంలో సగానికిపైగా చిన్నారులకు వ్యాక్సిన్ పంపిణీలో ఇబ్బంది ఏర్పాడటంతో గ్రామస్థులు ఆశావర్కరు అమృతను ప్రశ్నించారు. తమ పై అడిగిధికారులుతమకు ఈ గ్రామానికి సంబంధించి బూత్ లేదని చెప్పారు అన్నారు. అందుకు గాను తాను మేడంతో మాట్లాడి 2, వ్యాక్సిన్ బాటిల్స్ తెచ్చుకున్నాననిఅయినా సరిపోలేదని ఇంకా ఇవ్వమంటే నువ్వు అడిగినదానికంటే ఎక్కువే ఇచ్చానని పై అధికారి తెలిపారని వివరణ ఇచ్చారు. అనంతరం మీడియాకు సమాచారం తెలవడంతో వెంటనే కోట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి సుపర్ వైజర్ కయ్యుమ్ అన్నసాగర్ గ్రామానికి వచ్చి చిన్నారులకు సరిపడా వ్యాక్సిన్ ఇచ్చివెళ్లారు.మండల ఆసుపత్రికి కింద 11,గ్రామాలు ఉండగా కేవలం 7, బూతులు మాత్రమే ఏర్పాటు చేశారు. అందులో కోట్‌పల్లి క్లస్టర్‌కి 3, బూత్‌లు, ఇందులో కోట్‌పల్లికి మరోక్కటి ఇందోల్, ఒగ్లాపూర్ గ్రామాలకు ఏర్పాటు చేశారు. ఎన్నారం క్లస్టర్‌లో రెండు రెండు ఒకటి ఎన్నారం గ్రామంలో ఒకటి బుగ్గపూర్, కోత్తపల్లి, లింగంపల్లి, అదే విధంగా రాంపూర్ క్లసర్ కింద రెండు అందులో రాంపూర్, కంకణాలపల్లి, కంకణాలపల్లితండా, జిన్నారం, గ్రామాలలో బూత్‌లు ఏర్పాటు చేశారు. అదే విధంగా అన్నసాగర్ గ్రామంలో అంగాన్‌వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారుల సైతం పల్స్‌పోలియో వేయడానికి అంగాన్‌వాడీ కార్యకర్త నిరకరించారు. దీంతో ఏమి చేయలో అర్థం కాక అశా వర్కర్ కనీసం టెబుల్ ఇవ్వలని అడిగి చిన్నారులకు పల్స్‌పోలియో వేయడంగ్రామస్థులు ఉపురి పిల్చుకున్నారు. మండలం లోని కొన్ని చిన్న చిన్నా గ్రామాలలో ఉన్న చిన్నారుల తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని వాపోయారు. ప్రభుత్వం పల్స్ పోలియో బూత్‌ల ఏర్పాటులో అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని అధికారుల పని తీరు బాగాలేదని చిన్నారుల తల్లిదండ్రులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.



నాలుగు ప్రభుత్వం ఉద్యోగాలకు అర్హత సాదించిన నేదునూరు వాసి సయ్యద్ అల్ఫాను సత్కరించిన రాష్ట్ర ఎస్‌సి కమీషన్ మాజీ సభ్యులు చిలుకమర్రి నర్సింహ్మా

## ఉద్యోగాల సాధనలో అల్ఫా సాధించిన విజయం యువతకు స్ఫూర్తిదాయకం : చిలుకమర్రి

**కందుకూరు, మార్చి 3, ప్రభాతవార్త:** మట్టిలో మానిక్యంలా మెరిసిన సయ్యద్ అల్ఫా నేటి యువతకు స్ఫూర్తి దాయకమని రాష్ట్ర ఎస్‌సి కమీషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నర్సింహ్మ పేర్కొన్నారు. మండల పరిదిలోని నేదునూరు గ్రామానికి చెందిన సయ్యద్ సల్మాన్ భార్య సయ్యద్ అల్ఫా ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలకు జరిగిన పోటీ పరీక్షలలో పాల్గొని ఏకంగా నాలుగు ఉద్యోగాలకు అర్హత సాదించారు. ఈ సందర్భంగా చిలుకమర్రి అధివారం నేదునూరు గ్రామంలో అల్ఫా నివాసానికి వెల్లి వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బార్య విజయానికి తనవంతు ప్రోత్సాహం అందించిన అల్ఫా భర్త సయ్యద్ సల్మాన్‌ను అభినందించారు. అనంతరం అయన మాట్లాడుతు మారు మూల ప్రాంతాలలో జీవనం సాగిస్తు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలలో అర్హత సాదించడం అభినందనీయమని కృషి పట్టుదల ఉంటే సాదించలేదనిది ఏది ఉండదని అల్ఫా నిరూపించారన్నారు. అల్ఫా ఎంచుకున్న రం గం విద్యారంగానికి సంబందించినది కావడం మారుమూల ప్రాంతాలపైన ప్రజపైన అవగాహన ఉన్న వ్యక్తిగా గ్రామీణ ప్రాంతాలలో చదువుకునే వారికి సేవలందించే అవకాశం రావడం పల్లె ప్రజల అదృష్టం అన్నారు. తాను సాదించిన విజయాలకు మార్గాలను యువతకు అందించాలని పల్లెలోని యువత ఎక్కడా తీసిపోరనే విదంగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిద్దెల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీ వ్యక్తి మృతి

**కందుకూరు, మార్చి 3, ప్రభాతవార్త:** టిప్పర్ డీకోని వ్యక్తి మృతి చెందిన సంఠటన కందుకూరు పోలీస్టేషన్ పరిదిలో జరిగింది. అదివారం ఉదయం కందుకూరు సమీపంలో జరిగిన ఈ ప్రమాదం వివరాలు పోలీసులు స్తానికుల కథనం ప్రకారం ఈ విదంగా ఉన్నాయి. కందుకూరు గ్రామానికి చెందిన కొమ్మగళ్ళ బిక్షపతి (46) అదివారం ఉదయం 8.30 గంటల సమయంలో తన హోండా మోటారు సైకిల్‌పైన కందుకూరు గ్రామం నుండి కందుకూరు చౌరస్తావైపు వస్తుండగా మండలకేంద్రానికి సమీపంలో మేకలమండి వద్ద ఎదురుగా వచ్చిన డిసిఎం వాహనం అతివేగంగా ఎదురుగా వచ్చి బిక్షపతి ప్రయానిస్తున్న మోటారు సైకిల్‌ను బలంగా డీకొట్టడంతో బిక్షపతి తలకు తగిలిన గాయంతో తీవ్ర రక్తశ్రావం జరుగగా అతను ప్రమాద స్థలంలోనే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలలో టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగం అజాగ్రత్త కారణమని స్తానికులు పేర్కోన్నారు. ప్రమాద ప్రాంతంనుండి తప్పించుకు పోయిన టిప్పర్ డ్రైవర్ నేరుగా పోలీస్టేషన్‌కు వెల్లి లోంగిపోయినట్లు తెలిపారు. మృతుని భార్య లింగమ్మ పిర్యాదుమేరకు పోలీసులు కేసునమోదుచేసుకుని మృతదేహాన్ని పిఎం నిమిత్తం అసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదాల ఘటనలపైన సిఐ మక్బూల్‌జాని స్పందిస్తు వాహన చోదకులు వాహనాలు నడిపే సమయంలో భద్రతా చర్యలలో బాగంగా నిబందనలు పాటించాలన్నారు. ద్విచక్రవాహన దారులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా తలకు హెల్మెట్ దరించాలని, కార్లు నడిపేవారితోపాటు వాహనంలో ప్రయానించే వారు తప్పని సరిగా సీటు బెల్టులు రదించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు లేని వారు వాహనాలు నడపరాదని పిల్లలకు వాహనాలు నడిపేందుకు అవకాశం ఇవ్వరాదని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు నిబందనలు అతిక్రమిచే వారిపైన ఖటిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ మక్బూల్‌జానీ హెచ్చరించారు.



## ఎమ్మెల్యేను కలిసిన మైల్వార్ గ్రామస్తులు

**బషీరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త :** తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని మైల్వార్ గ్రామస్తులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైల్వార్ గ్రామానికి మీసేవతోపాటు శాశ్వత ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సీఎస్పీ నిర్వాహకుడు శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో నవాంద్గి పిఎసిఎస్ చైర్మన్ అజయ్య ప్రసాద్,బషీరాబాద్ మండలం యూత్ జనరల్ సెక్రెటరీ శ్రీహరి నాయకులు దానం సాయిలు నాగేష్ మున్నూరు వినోద్ విజయ్ యశ్వంత్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న కళ్యాణం, బోనాలు



బోనాల ఊరేగింపులో మహిళలు

**షాబాద్, మార్చి 3, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో మల్లన్న కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలో మలన్న దేవాలయం వద్ద ఒగ్గు కళాకారుల ఆధ్వర్యంలో మల్లన్న, గొల్ల కేతమ్మ కళ్యాణం వైభవంగా జరిపించారు. అనంతరం మహిళలు మల్లన్న, ఎల్లమ్మ బోనాల ఊరేగింపు చేపట్టారు. ఈ బోనాల ఊరేగింపుల్లో శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతలతో గ్రామం మర్మోగింది. అగ్గి గుండం తొకే 2 కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవాలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## 9న సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపన

**మేడ్చల్, మార్చి 3ః ప్రభాతవార్త ః** మేడ్చల్ మండల పరిధి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని కండ్లకోయలో ఈ నెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపన చేయనున్న ఐటీ కారిడార్ ప్రాంగణాన్ని నేడు కాంగ్రెస్ నేతలు పర్యటించి పరిశీలించనున్నారని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీమేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, మైనంపల్లి హన్మంత్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు సందర్శించనున్నారని తెలిపాడు. కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరాడు.

## శివసేన పార్టీకి మద్దతు పలుకాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్

**మేడ్చల్, మార్చి 3ః ప్రభాతవార్త ః** శివసేన పార్టీని ఆదరించి మద్దతు పలుకాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ కోరాడు. మేడ్చల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివసేన పార్టీ జిల్లా కార్యాలయంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల వాల్‌పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించి, పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఈ సందర్భంగా మాట్లాఉడతూ శివసేన పార్టీకి రాష్ట్రంతో పాటు మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో మంచి ఆదరన ఉందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ నుండి పోటి చేయనున్నామని అన్నాడు. స్థానిక ప్రజలతో పాటు ఉత్తర భారతీయుల మద్దతు సహకారం లభిస్తున్నదని అన్నారు. ప్రజలు తమ పార్టీని దీపించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీష్, నాగభూషణం, సుమన్, విజయ్, మాదవ్, వినిత్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్



దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాలనీలో అంబేద్కర్ 100వ జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి

## అట్టడుగు వర్గాల వారి అభివృద్ధితోనే అంబేద్కర్ ఆలోచనలు నెరవేరుతాయి

**కీసర,మార్చి3,ప్రభాతవార్తః** అట్టడుగు వర్గాల వారి అభివృద్ధితోనే అంబేద్కర్ ఆలోచనలు నెరవేరుతాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు.ఆదివారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాలనీ మాల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో అంబేద్కర్ 100వ జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులలో రిజర్వేషన్ల ద్వారా కొంత మంది మాత్రమే వృద్ధిలోకి వచ్చారని,అట్టడుగు వర్గాల దళిత సోదరులకు అన్యాయం జరుగుతుందని.అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి సార్ధకత చేకూరాలంటే రిజర్వేషన్ల ద్వారా లబ్ధి చేకూరాలని,ఇంకా పేదరికంలో మగ్గుతున్న దళిత సోదరులను వృద్ధిలోకి తీసుకురావాలని అన్నారు.టిపిసిసి ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే సమాజంలో అన్ని కులాల,మతాల,వర్గాల ప్రజలు కలిసి మెలిసి జీవిస్తున్నారని,అందరికి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సమానంగా అందుతున్నాయని అన్నారు.అంబేద్కర్ ఏదో ఒక కులానికో,మతానికో చెందిన వ్యక్తి కాదని అతను భరతమాత ముద్దుబిడ్డ అని అన్నారు.ఒక జ్ఞాన సంపన్నుడని,ఆయన స్ఫూర్తితో మనమందరం ఈ దేశాన్ని అన్ని రంగాల్లో మరితం ఉజ్వలంగా ముందుకు తీసుకువేళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు రామారావు,ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి,కౌన్సిలర్లు నాగయపల్లి సుజాత శ్రీనివాస్,మంగళపురి వెంకటేష్,వరగంటి వెంకటేష్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి,ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత రాజు,సుమేష్,మాల మహనాడు సంఘం అధ్యక్షులు గుజ్జక పరశురాం, మాల సంఘం అధ్యక్షులు రాజేంద్రప్రసాద్,ప్రధాన కార్యదర్శి సాయిబాబా,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు,ముదిరాజు సంఘం అధ్యక్షులు ఈత రాజు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రాజు,మాల సంఘం సభ్యులు చంద్రమౌళి,మహేందర్, చెన్నయ్య,శ్రీనివాస్,గౌతంరాజు,లక్ష్మణ్,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి బోనాలు

### -బోనాల పండుగల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**కొత్తూర్, మార్చి 3, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామంలో ఆదివారం మల్లన్న స్వామి బోనాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జిల్లా జడ్పీవైస్ చైర్మెన్ ఈట గణేష్ పాల్గొని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో మల్లన్న స్వామికి బోనాలతో ఊరేగింపుగా వచ్చి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ, మాజీ ఉమ్మడి మండలాల ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కళ్లెం నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ శంకరయ్య, దేశాల భీమయ్య, వనం బాల్‌రాజ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ఎంపీ అభ్యర్థిగా రాజేందర్ ఖరారుపై ఎంపిపి హర్షం

**ఘట్‌కేసర్, మార్చి 3, ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్‌ను ప్రకటించడంతో ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆయనను కలిశారు. మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్‌ను బిజెపి అధిష్టానం ఖరారు చేయగా ఆదివారం ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డితో పాటు నాయకులు ఈటల నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి కండువాతో సన్మానించారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరిపై కాషాయం జెండా ఎగరడం ఖాయమని ఎంపిపి అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రజల్లో విశేషమైన ఆధరణ ఉందని, తెలంగాణ ప్రజలు బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఎంపిపి వెంట సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బసవ రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

## రైతులు, వృద్ధులకు సన్మానం



రైతులు, వృద్ధులను సన్మానిస్తున్న సిజిఆర్ సభ్యులు

**కడ్తాల్,మార్చి 03 ప్రభాతవార్త :** కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ వారి సహకారంతో కడ్తాల్ మండల పరిధిలోని చరికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన పర్యావరణ బాలచైతన్య కేంద్రంలో నేడు విద్యార్థులచే యోగాసనాల ప్రదర్శన, వృద్ధులకు, రైతులకు సన్మానం అనే కార్యక్రమం గ్రామ ఇంఛార్జ్ కాసాని మమత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ బాల చైతన్య కేంద్రాల నిర్వాహకులు రజనికాంత్ ముఖ్య అతిథిగా హాజరై రైతులు దేశానికి వెన్నముక వంటి వారని, రైతులు బాగుంటే దేశం బాగుంటుందని, భారతదేశం అన్నపూర్ణ దేశంగా మరి ప్రపంచ దేశాలకు అన్నంపెట్టే విధంగా మారాలని అందుకనుగుణంగా ప్రభుత్వాలు రైతన్నలకు ఆసరాగా నిలవాలని అన్నారు. వృద్ధుల పట్ల పిల్లలు ప్రేమ, గౌరవం కలిగి ఉండాలి అందుకు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో యోగాసనాల ప్రదర్శనా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలోని వృద్ధులను, రైతులను సన్మానించి అందరికి అల్పాహారాన్ని అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాలకూర్ల రాములు (ఎంపిటిసి), లాలికోట నర్సింహ, కసాని ఉమా, సంగెం నాగరాణి, రైతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రం ప్రారంభం

**కడ్తాల్,మార్చి 03 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు సమక్షంలో వంద రోజుల అంబలి రాగిజావా వితరణను ఆదివారం స్థానిక పాల శీతలీకరణ కేంద్రం వద్ద ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక జడ్పీటిసి జరుపుల దశరథ్‌నాయక్, లయన్స్ క్లబ్ కార్యనిర్వహణ పర్యవేక్షణ అధ్యక్షులు (పిడిసి) చెన్నకిషన్‌రెడ్డి, పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఆనంద్, ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గంపశ్రీను, జోగు వీరయ్య, బిచ్చునాయక్, మల్లప్ప, లక్ష్మయ్య, రామకృష్ణ, గణేష్, సురేష్, కుమార్, పాండు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

